బాధ్యతలు స్వీకరించిన క్రైం డీసీపీ జనార్దన్

సుబేదారి, మార్చి 17 : వరంగల్ పోలీసు కమిషనరేట్ క్రైం విభాగం డీసీపీగా జనార్దన్ సోమవారం హనుమకొండలోని కమిషనరేట్ క్రై విభాగ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 1989 ఎస్సై బ్యాచ్‌కు చెందిన జనార్దన్ వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలో వివిధ హోదాల్లో పనిచేశారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్‌లో అదనపు ఎస్పీగా పని చేసి, పదోన్నతిపై ఇక్కడికి డీసీపీగా వచ్చారు. బాధ్యతలు స్వీకరణ తర్వాత జనార్దన్ సీపీ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

కేయూ పరిశోధక విద్యార్థులకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలు

పరశురాం

ప్రశాంత్

హనుమకొండ చౌరస్తా, మార్చి 17 : టీజీపీఎస్సీ విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాల్లో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. పొలిటికల్ సైన్స్ పరిశోధక విద్యార్థి బినవేని పరశురాం యాదవ్ రాష్ట్రవ్యాప్తంగా 35వ ర్యాంకుతో బీసీ వెల్ఫేర్ పాఠశాలలో ఉద్యోగం సాధించాడు. అలాగే మ్యాథమెటిక్స్ పరిశోధక విద్యార్థి చింతకింది ప్రశాంత్ 607వ ర్యాంకుతో ఎస్సీ వెల్ఫేర్ పాఠశాలలో ఉద్యోగం సాధించాడు.

గ్రీవెన్స్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ ప్రావీణ్య
- వివిధ సమస్యలపై 76 వినతులు

విజ్ఞప్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, మార్చి 17 : గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 76 వినతులు వచ్చాయి. డీఆర్వో గణేశ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఆర్డీవోలు రాథోడ్ రమేశ్, నారాయణ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలి : మడికొండ వడ్డెరలు

మడికొండ గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ 1018లో నిజాం కాలంలో నిర్మించిన బావిని తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వడ్డెరలు ఫిర్యాదు చేశారు. తాగునీటి అవసరాలకు వినియోగించుకొనే బావిని పూడ్చి జీడబ్ల్యూఎంసీ అనుమతి తీసుకొని అక్రమంగా పూడ్చి నిర్మాణం చేపడుతున్నారు. నిర్మాణం చేపడుతున్న వారిపై, అక్రమంగా అనుమతి ఇచ్చిన బల్దియా అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో పల్లపు మహేశ్, పల్లపు కుమారస్వామి, బోసు ఎల్లయ్య, పల్లపు కుమార్ ఉన్నారు.

మూడేండ్లుగా తిరుగుతున్న..

– బైరపాక మాలత, కంఠాత్మకూర్, నడికూడ

మూడేండ్లుగా తిరుగుతున్నా దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయడం లేదు. ఇప్పటికే మూడు నాలుగు సార్లు మండల కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేక పోవడంతో కలెక్టర్‌ను కలిసి మొరపెట్టుకున్నా. నేను, నా భర్త సురేశ్ వ్యవసాయ కూలీలం. మాకు ఒక కూతురు, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. వీరిలో మధ్యవాడు అక్షిత తేజ పుట్టుకతోనే నరాలు చచ్చుపడి నడువలేని స్థితిలో ఉన్నాడు. ఇపుడు అతడి వయసు 8 సంవత్సరాలు. నిత్యం మేము అతడికి సపర్యలు చేస్తున్నారు. పనికి వెళ్తేనే మా జీవనం సాగుతుంది. 91 శాతం వైకల్యంతో సదరం సర్టిఫికెట్ జారీ చేశారు. ఆస్పత్రుల ఖర్చులు భరించడం ఇబ్బందిగా మారుతున్నది. ఇప్పటికైనా దివ్యాంగుల పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలి.

మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారు

దీక్షలో పాల్గొన్న నాయకులకు మద్దతు తెలుపుతున్న విజయ్ భాస్కర్

హనుమకొండ, మార్చి 16 : మాదిగలను కాంగ్రెస్ సర్కారు నమ్మించి మోసం చేస్తున్నదని భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్ అన్నారు. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ అధ్యక్షతన బాలసముద్రంలోని ఏకశిల పార్కువద్ద చేపట్టిన రిలే దీక్ష సోమవారం తొమ్మిదో రోజుకు చేరుకుంది. దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించి ఆయన మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి కేవలం మాదిగలనే కాకుండా అన్ని వర్గాలను మోసం చేస్తున్నాడని, మాయమాటలు చెప్పి పబ్బం గడుపుతున్నాడని ఎద్దేవా చేశారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని గుర్తించి తెలంగాణ ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ పలుమార్లు ప్రధానమంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా చేవెళ్లలో డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ పార్టీ కమిషన్ల పేరుతో వారి గొంతు కోస్తున్నదన్నారు.రాబోయే రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు మాదిగలు ఎలాంటి పోరాటం చేసిన బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని, అవసరమైతే ప్రత్యక్షంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఎంఎస్పీ జాతీయ నేతలు మంద కుమార్, వేల్పుల సూరన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేశ్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు పాల్గొన్నారు.

వర్గీకరణ చేసే వరకు ఉద్యమం..

దామెర : దామెరలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఏడో రోజుకు చేరుకుంది. ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు గోవిందు రవికుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చేసేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. వేల్పుల శ్రీనివాస్, గోవిందు, సుధాకర్, దామెర రాజు, ఈరెల్లి రతన్, హరీశ్, చిన్ని పాల్గొన్నారు.

పన్నుల వసూళ్ల లక్ష్యం సాధించాలి

మేయర్ గుండు సుధారాణి

సమీక్ష చేస్తున్న మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, మార్చి 17 : ఆస్తి, నీటి పన్నుల వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాలు సాధించాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పన్నుల వసూళ్ల పురోగతిపై ఆమె సమీక్ష నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 118.06 కోట్లు పన్నుల సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 60.17 కోట్లు మాత్రమే వసూలైందని, నీటి పన్నులు రూ. 30.18 కోట్లు కాగా కేవలం రూ.79 లక్షలు మాత్రమే సేకరించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బడా బకాయిదారులను గుర్తించి రెడ్ నోటీసులు జారీ చేయాలన్నారు. పన్నులు చెల్లించని పక్షంలో ఆస్తులను జప్తు చేయాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై జరిగిన సమీక్షలో క్రమబద్ధీకరణ కోసం లక్షకుపైగా దరఖాస్తులు వచ్చాయని, 14,088 మంది ఫీజులు చెల్లించారని అధికారులు వివరించారు. దీనిపై మేయర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పించాలని టౌన్‌ప్లానింగ్ సిబ్బందికి సూచించారు. రంజాన్ పండుగ ఏర్పాట్లు వెంటనే మొదలు పెట్టాలన్నారు. మసీదులకు లైటింగ్, ఈద్గా మైదానాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. వేసవిలో కుక్కల బెడద నివారణకు కార్పొరేటర్ల సహకారంతో నీటి తొట్టీలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, రాజేశ్వర్, రవీందర్, టాక్సేషన్ అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు..

వేసవిలో తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులను ఆదేశించారు. గ్రేటర్ కమిషనర్‌తో కలిసి ఆమె వడ్డేపల్లి ఫిల్టర్‌బెడ్, కాజీపేటలోని ఈఎస్ఎల్ఆర్‌ను పరిశీలించారు. వడ్డేపల్లి జంక్షన్ విస్తరణపై టౌన్‌ప్లానింగ్ అధికారులతో చర్చించారు. ఎన్జీవోస్ కాలనీ వైపు రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని ఆదేశించారు. బాలాజీనగర్, విష్ణుపురి, ఈఎస్ఎల్ఆర్‌ను పరిశీలించి నీటి సరఫరా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఇతర శాఖల వారు అభివృద్ధి పనులు చేస్తే బల్దియా నుంచి ఎన్‌వోసీ తీసుకున్న తర్వాతే చేపట్టేలా చూడాలన్నారు. అనంతరం సోమిడి రోడ్డులో తాగునీటి సరఫరాను పరిశీలించారు. కార్పొరేటర్లు సిరంగి సునీల్, విజయశ్రీరజాలీ, హెచ్‌వో రమేశ్, ఈఈలు మహేందర్, మాధవీలత, డీఈలు సారంగం, కార్తీక్‌రెడ్డి, ఏఈ సరిత పాల్గొన్నారు.

ఉగాదిలోగా బిల్లులు చెల్లిస్తాం..

ఉగాది పండుగలోగా కొంతమేరకు కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తామని మేయర్, కమిషనర్ హామీ ఇచ్చారు. కార్పొరేషన్‌లో వారిని కలిసిన కాంట్రాక్టర్లు పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. పండుగల నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్నామని విన్నవించారు. స్పందించిన వారు బడ్జెట్ సమావేశం ముగిసిన తర్వాత జనరల్ ఫండ్‌కు సంబంధించిన బిల్లులు చెల్లిస్తామన్నారు.

విమానాశ్రయానికి రాణిరుద్రమదేవి పేరు పెట్టాలి

హనుమకొండ చౌరస్తా, మార్చి 17 : మామునూరు విమానాశ్రయానికి రాణి రుద్రమదేవి పేరు పెట్టాలని జాగృతి రాష్ట్ర నాయకురాలు మారిపల్లి మాధవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం బాలసముద్రంలో ఆమె మాట్లాడారు. జాగృతి నాయకురాళ్లు నూకల రాణి, పాకనాటి మంజుల రావు, కేతరి సమ్మక్క, హైమావతి, నేరెళ్ల సరోజన, వీణమాల పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో శశాంక్‌కు బంగారు పతకం

హనుమకొండ చౌరస్తా, మార్చి 17 : కొత్తగూడెంలో జరిగిన 14వ ఓపెన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీల్లో హనుమకొండ న్యూశాయంపేటకు చెందిన 8వ తరగతి చదువుతున్న గుజ్జేటి శశాంక్ 48 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించాడు. గతంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆరు బంగారు పతకాలతో పాటు సీబీఎస్ఈ స్కూల్ గేమ్స్‌లో జోనల్ లెవల్‌లో బ్రోంజ్ మెడల్ కైవసం చేసుకున్నాడు.

28న కేయూ సాంకేతిక సిబ్బంది సంఘం ఎన్నికలు

హనుమకొండ చౌరస్తా, మార్చి 17 : కాకతీయ విశ్వవిద్యాలయ సాంకేతిక సిబ్బంది సంఘం(కుట్సా) ఎన్నికలు ఈ నెల 28న జరగనున్నాయి. సోమవారం అభ్యర్థులు సంఘంలోని ముఖ్య పదవులకు తమ నామినేషన్లు సమర్పించారు. పుల్ల శ్రీనివాస్(అధ్యక్ష పదవికి), ఎన్ రాము (జనరల్ సెక్రటరీ పదవికి), మెట్టు రవి(వైస్ ప్రెసిడెంట్ పదవికి), వై రవికుమార్ జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) పదవికి, వై బాబు జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్)కి, వీ ప్రేమసాగర్ కోశాధికారి పదవికి పోటీ చేస్తున్నారు.

ఓయూలో ఉద్యమ నిషేధం ఎత్తివేయాలి

హనుమకొండ చౌరస్తా, మార్చి 17 : ఉస్మానియాలో ఉద్యమ నిషేధాలను ఎత్తివేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలుపుతామని కేయూ బీఆర్ఎస్వీ నాయకులు హెచ్చరించారు. ఓయూలో విద్యార్థులు, విద్యార్థి సంఘాల ధర్నాలు, నిరసనలను నిషేధిస్తూ వీసీ ఇచ్చిన సర్కులర్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కేయూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ లైబ్రరీ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేయూ అధ్యక్షుడు భైరపాక ప్రశాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్‌చంద్ర మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీలో తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేసే హక్కు రాజ్యాంగం కల్పిస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిషేధిస్తూ జీవో తేవడం దుర్మార్గ పాలనకు నిదర్శనమన్నారు. అనిల్, రాజేశ్, మహేశ్, గణేశ్, అఖిల్, సునీత్, హరి, వినోద్ పాల్గొన్నారు.

'ఆత్మహత్యల నివారణ సదస్సు' కరపత్రాల ఆవిష్కరణ

హనుమకొండ చౌరస్తా, మార్చి 17 : 'ఆత్మహత్యల నివారణ సదస్సు' కరపత్రాలను సోమవారం హైదరాబాద్‌లో ఆత్మహత్యల నివారణ కమిటీ, సైకాలజిస్ట్‌ల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో డీజీపీ జితేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10 సంవత్సరాలుగా సైకాలజిస్ట్ డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మందిని కాపాడటం అభినందనీయమన్నారు. వెల్ఫేర్ ఎస్పీ రమణబాబు, అశోక్ ఉన్నారు.

మధ్యాహ్న భోజన మెనూ పాటించడం లేదు

కమలాపూర్, మార్చి 17 : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన మెనూ పాటించడం లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు మండల విద్యాధికారి శ్రీధర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. విద్యార్థులకు గుడ్డుతో పాటు సరైన పోషకాహారం ఇవ్వడం లేదన్నారు. సంఘం మండలాధ్యక్షుడు కత్తి రమేశ్, పట్టణాధ్యక్షుడు ఎడ్ల వెంకటేశ్వర్లు, బొచ్చు కరుణాకర్, ఎగ్గడి సతీశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ యూనివర్సిటీలు సమాజ అవసరాలు తీర్చాలి : కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, మార్చి 17 : రాష్ట్ర స్థాయిలో సామాజిక అవసరాలు, విద్యా లక్ష్యాలు సాధించడానికి ప్రభుత్వ యూనివర్సిటీలు ఏర్పడ్డాయని కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేయూలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన సెనేట్ హాల్లో 'యూజీసీ నూతన నిబంధనలు.. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి' అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ యూనివర్సిటీలు విద్యను వ్యాపారమయంగా మారుస్తున్నాయని, ప్రభుత్వ యూనివర్సిటీలు సామాజిక సేవ చేస్తున్నాయన్నారు. ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నున్న అప్పారావు, పీడీఎస్‌యూ జాతీయ నాయకులు ఈడంపాక విజయ్‌కన్నా, పీడీఎస్‌యూ నాయకులు అనిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబ, రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రీన్ సుల్తానా పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు పనులు పూర్తి చేయాలి

ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ, మార్చి 17 : ఇంటర్ లింకింగ్, ట్రాన్స్‌ఫార్మర్లు, వీసీబీల ఏర్పాటు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు పనులు త్వరగా పూర్తి చేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి ఎస్ఈలను ఆదేశించారు. సోమవారం నక్కలగుట్టలోని టీజీఎన్పీడీసీఎల్ భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్‌లో పంట కోతలు పూర్తి కానున్న నేపథ్యంలో వ్యవసాయ సర్వీసులను త్వరగా రిలీజ్ చేయాలన్నారు. వోల్టేజీ మరింత మెరుగుపరచడానికి లైన్లలో కెపాసిటర్ బ్యాంకులు పెట్టాలన్నారు. ఇన్‌చార్జి డైరెక్టర్లు అశోక్ కుమార్, సదర్‌లాల్, మధుసూదన్, సీఈలు తిరుమల్‌రావు, రాజుహాన్, అశోక్, బికంసింగ్, వెంకటరమణ, డీఈ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ

హనుమకొండ చౌరస్తా, మార్చి 17 : జిల్లా విద్యా శాఖ, భారతీయ కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో డీఈవో వాసంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. జిల్లాలో 1947 మంది ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించామని, వీరిలో 143 మందికి ఉపకరణాలు ఇచ్చామని చెప్పారు. సమ్మిళిత విద్య సమన్వయకర్త బద్దం సుదర్శన్‌రెడ్డి, గుణాత్మక విద్య సమన్వయకర్త శ్రీనివాస్‌రెడ్డి, బాలికా విద్యాధికారి సునీత, మండల విద్యాధికారి నెహ్రూ, ప్రణాళిక సమన్వయకర్త మహేశ్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

హనుమకొండ, మార్చి 17 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఓటర్ల జాబితా ఫారం 6, 7, 8ల సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం హనుమకొండ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాథోడ్ రమేశ్ సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ విఠలేశ్వర్, వివిధ పార్టీల ప్రతినిధులు ఎండీ నేహాల్, రావు అమరేందర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, శ్యామ్‌సుందర్, సయ్యద్ ఫైజుల్లా పాల్గొన్నారు.

పడుకున్న వ్యక్తిపైకి దూసుకెళ్లిన కారు

వ్యక్తి పరిస్థితి విషమం.. దవాఖానకు తరలింపు

కాజీపేట, మార్చి 17 : కాజీపేట రైల్వే జంక్షన్ ప్రాంగణంలో పడుకున్న వ్యక్తి పైకి ఓ కారు దూసుకెళ్లడంతో అతడి పరిస్థితి విషమంగా మారింది. ప్రయాణికులు, 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ శివారులోని అయోధ్యపురంకు చెందిన బైరబోయిన రాజు (44) పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పనులు చేసి రాత్రి వేళ రైల్వే జంక్షన్ ఎదుట ప్రాంగణంలో పడుకుంటాడు. ఎప్పటిలాగే రాజు ఆదివారం రాత్రి జంక్షన్ ప్రాంగణంలో నిద్రపోయాడు. కాగా, ప్రయాణికులను పికప్ చేసుకొనేందుకు సోమవారం కాజీపేట రైల్వే స్టేషన్‌కు వచ్చిన కారు అదుపుతప్పి రాజు పైనుంచి వెళ్లింది. దీంతో అతడు అపస్మాకరస్థితికి చేరుకున్నాడు. స్థానికులు గమనించి 108కి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న మెడికల్ టెక్నీషియన్ లింగాల శివకుమార్, పైలట్ కుమారస్వామి రాజుకు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు. ప్రస్తుతం రాజు పరిస్థితి విషమంగానే ఉందని సిబ్బంది తెలిపారు.

ఎంపీటీసీల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు మృతి

నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

సోమేశ్వర్‌రావు(ఫైల్)

సోమేశ్వర్‌రావు కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

ఐనవోలు, మార్చి 17 : ఎంపీటీసీల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు బోయినపల్లి సోమేశ్వర్‌రావు(67) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. పంథిని ఎంపీటీసీగా రెండు పర్యాయాలు ఆయన సేవలందించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నారు. సోమేశ్వర్‌రావుకు భార్య రమాదేవి, కుమార్తెలు స్వప్న, స్వర్ణ, స్వాతి ఉన్నారు. కాగా, విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్, మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ మార్నేని మధుమతి, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, మాజీ సర్పంచ్ ప్రేమలత-పూర్ణచందర్‌రావు, సదానందం, విక్రమ్‌రావు, మల్లేశం, మహేందర్ తదితరులు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Female Marketing Executives for a Reputed Pvt. Ltd Company. Salary : 12,000/- to 20,000/-, Quli: Inter/Degree, Age: 24 to 30. Cont: 7660009009, 7036229903
NTW-332480

SHORT TERM COACHING

★Sri Chaitanya Junior College, Uppal. 45 Days BiPC-NEET and MPC-EAMCET. Contact: K. ASHOK REDDY, AO. Cell: 9441884705
NTW-000

PLOT FOR SALE

★హైదరాబాద్‌లో మరో న్యూయార్క్ లాంటి 4వ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు & ఇండ్లు అమ్మబడును. శ్రీశైలం హైవేకి మహర్దశ... ఆలస్యం చేయకండి... నేడు తక్కువ ధరలో కొనండి - రేపు కోటీశ్వరులు కండి. మహేశ్వరంలో ఓపెన్ ప్లాట్ రూ. 6,000/-కే గజం. సంప్ర: 8008091512.
NT-330660

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నర్సులు బెడ్‌పై.. పేషెంట్లు బయట

- ప్రభుత్వాస్పత్రిలో రోగుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

బయట బెడ్‌పై ఉన్న పేషెంట్‌లు

పేషెంట్ పడుకునే బెడ్‌పైనే మందులు పెట్టి కూర్చున్న నర్సులు

నయీంనగర్, మార్చి 17 : హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో వైద్యులు, నర్సులు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు ఉంటున్నట్లు తెలిసింది. సరైన వైద్యం అందక నానా ఇబ్బందులు పడుతున్నామని పేషెంట్లు చెప్పారు. సోమవారం పేషెంట్లు ఉండాల్సిన బెడ్‌లపై నర్సులు కూర్చొని మందులు పంపిణీ చేస్తుండగా, బయట వరండాలో ఉన్న బెడ్లపై పేషెంట్లు ఉండడం కనిపించింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రేపు ఎన్పీడీసీఎల్ సవరణ ప్రతిపాదనలపై విచారణ

హనుమకొండ, మార్చి 17 : తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ), నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సవరణ చేసిన ఆదాయ ఆవశ్యకత, రిటైల్ సరఫరా ధరలు, క్రాస్ సబ్సిడీ సర్‌చార్జీల ప్రతిపాదనలపై బుధవారం బహిరంగ విచారణ చేపడుతున్నట్లు టీజీఎన్పీడీసీఎల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నెల 19న ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్‌లో జరుగనున్న బహిరంగ విచారణలో తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ దేవరాజు నాగార్జున్ పాల్గొంటారని, ఎన్పీడీసీఎల్ పరిధిలోని 17 జిల్లాల విద్యుత్ వినియోగదారులు పాల్గొని తమ అభిప్రాయాలు తెలపాలని యాజమాన్యం ఆ ప్రకటనలో పేర్కొన్నది.

20న బల్దియా ప్రత్యేక సమావేశం

వరంగల్, మార్చి 17 : ఈ నెల 20న బల్దియా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు బల్దియా కార్యదర్శి అలివేలు ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిల్ హాల్‌లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన జరిగే సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌పై నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

వామ్మో.. ఎల్ ఆర్ ఎస్

- రూ.175 ఫీజు స్థానంలో రూ.7లక్షలు చూపిన అధికారులు
- లబోదిబోమంటున్న బాధితుడు

వరంగల్, మార్చి 17 : ఎల్ఆర్ఎస్ ఫీజులు చూస్తేనే దరఖాస్తుదారులు వణికిపోతున్నారు. బల్దియా అధికారుల తప్పిదాలు అన్నీఇన్నీ కాదు. వందలు, వేలలో రావాల్సిన